

# ప్రజాధనం దుర్వినియోగం...

- ప్రభుత్వానికి లక్షల్లో గండి..
- ఒకే రేషన్ కార్డు పై ప్రభుత్వ ఉద్యోగం, సంక్షేమ పథకాలు..
- ప్రభుత్వాన్ని మోసం చేసిన ఘనుడు..
- ఈ ఘనుడిపై క్రిమినల్ కేస్ తప్పదా.. ?
- 18 సంవత్సరాల నుండి ప్రభుత్వ సొమ్మును రికవరీ చేయాలని గ్రామ ప్రజలు...
- నిద్రావస్థలో కేడీసీసీ, రెవిన్యూ అధికారులు..




వెల్దుర్తి సెప్టెంబర్ 16 (అఖండ భూమి) : గత 18 సంవత్సరాల నుండి ప్రభుత్వాన్ని మోసం చేసి ఒకే రేషన్ కార్డు పై ప్రభుత్వ ఉద్యోగం, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో పెన్షన్ పొందుతూ.. లక్షలు గడిస్తున్న గనుడు తెలుగు రోషన్న, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్న తెలుగు సుబ్బన్న లు మండలంలోని ఎస్ హెచ్ బోయినపల్లి గ్రామంలో సోమవారం వెలుగు చూసింది. వీరిద్దరూ ఒకే రేషన్ కార్డు నందు పేర్లు నమోదుగా ఉన్నాయి. రేషన్ కార్డు WAP 132902900354 , వృద్ధాప్యం పెన్షన్ సీరియల్ నెంబర్125, ID No: 113680716 నంబర్లు కలవు. వివరాల్లోకి వెళితే కర్నూలు జిల్లా వెల్దుర్తి మండల సొసైటీ బ్యాంకు నందు 7 సంవత్సరాలుగా క్లర్క్ ఉద్యోగిగా విధులు నిర్వహించారు. నేడు డోన్ మండలం కే డి సి సి రాచర్ల బ్రాంచ్ నందు అసిస్టెంట్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయత సమాచారం. వేలకు వేలు జీతాలు గడిస్తూ.. సంవత్సరాలుగా సంక్షేమ పథకాలు పొందుతూ.. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నటువంటి వారిపై చర్యలు తీసుకొవాలని ప్రజాధనాన్ని రికవరీ చేయడమే కాకుండా.. వారిపై క్రిమినల్ కేస్ నమోదు చేసి ప్రజల సొమ్మును వసూలు చేయాల్సిన బాధ్యత సంబంధిత కేడిసిసి, రెవెన్యూ జిల్లా ఉన్నత అధికారులపై ఉందని గ్రామ ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్రజా సంఘాలు ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# దళిత మహిళను వివస్త్రను చేసి కట్టేసిన దుశ్చర్య సంఘటనపై లోతైన విచారణ జరపాలి

## ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్



ఎమ్మిగనూరు సెప్టెంబర్ 16 (అఖండ భూమి) : ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో నవీన్ మాదిగ ఎమ్మిగనూరు ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితురాలు మాదిగ గోవిందమ్మ ను కలిసి జరిగిన సంఘటన గురించి పూర్తిగా ఆమె ద్వారా విషయం తెలుసుకొని అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దకడుబూరు మండలం కల్లుకుంట గ్రామంలో మానవ మృగాల రూపంలో ఆధిపత్య కులస్తులు తయారయ్యి ఒంటరిగా ఉన్న దళిత విధవరాలు మహిళ అయినా గోవిందమ్మను ఎత్తుకు వెళ్లి బీసీ కులస్తుల ఇంట్లో కట్టివేసి ఆమె ను వివస్త్రను చేసి కుట్ర పన్ని శారీరక హింసలకు పాల్పడి అవమానకరంగా పైశాచిక ఆనందం పొందిన ఆధిపత్య బిసి కులస్తులు ఇంత నీ ఛాతి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని.ఇటువంటి హేయమైన సంఘటన సభ్య సమాజంలో మన మధ్యనే జరుగుతుందంటే దళితులు ఎంత అవమానకరమైన జీవితం ఇప్పటికీ అనుభవిస్తున్నారో ఈ సంఘటన ద్వారా అర్థం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన పై నిందితులతోపాటు గ్రామానికి చెందిన కొంతమంది ఆధిపత్య కులాలను కూడా విచారణ జరిపి నిజా నిజాలు నిగ్గు తేల్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దాది పోగు నవీన్ మాదిగ ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి హరిజన జయన్న మాదిగఏపి ఎంఆర్పిఎస్ జిల్లా కార్యదర్శి పరిగల ప్రకాష్ రాజ్ మాదిగ ఏపీ ఎంఆర్పిఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇన్చార్జి మద్రి జయరాజు మాదిగ ఎమ్మిగనూరునియోజకవర్గం అధ్యక్షులు మీనిగా నాగేష్ మాదిగ మంత్రాలయం నియోజకవర్గ అధ్యక్షులు నేపాల్ మాదిగలి ఎమ్మిగనూరు టౌన్ అధ్యక్షులు కదిరి కోట రంగన్న ఎమ్మిగనూరు తాలూకా ఉపాధ్యక్షులు మద్రి సురేష్ ఎమ్మిగనూరు తాలూక కార్యదర్శి మద్రి విజయ్ మాదిగ ఎమ్మిగనూరు మండల కార్యదర్శి ఆరెకంటి రాజు మాదిగ గోనెగండ్ల మండల అధ్యక్షులు మునెప్ప గుడికల్ ఎంఆర్పిఎస్ నాయకులు పెద్ద విజయ్ తదితరులు పాల్గొన్నారు

# డా వైయస్ రాజశేఖర్ రెడ్డి 12వ స్మారక రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలు




బాపట్ల క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 16 (అఖండ భూమి) : బాపట్ల నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదెమధుసూదన రెడ్డి సహాయ సహకారములతో దీపావళి పర్వదినం వేడుకలను పురస్కరించుకొని స్వర్గీయ డా వైయస్ రాజశేఖర్ రెడ్డి 12వ స్మారక రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలు 2024 పిట్టలవానిపాలెం మండల కేంద్రంలో గాదె యువసేన వైయస్ఆర్ అభిమానుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు గాదె యువసేన నాయకులు నిర్వాహకులుజి దేగల రవి రెడ్డి తెలిపారు.

# మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా వెల్దుర్తిలో ముస్లింల భారి ర్యాలీ




వెల్దుర్తి సెప్టెంబర్ 16 (అఖండ భూమి) : జగత్ ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జన్మదినం సందర్భంగా మండల కేంద్రమైన వెల్దుర్తి లో ముస్లింలు నారే తక్బీర్ , అల్లాహ్ అక్బర్ అనే నినాదంతో వెల్దుర్తి జామియా మసీదు నుండి వెల్దుర్తి పాతబస్టాండ్ మీదుగా పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ సకల మానవాళి మహమ్మద్ ప్రవక్తను ఆదర్శంగా తీసుకొని సత్ప్రవర్తనను, నీతి, నిజాయితీలను కలిగి సంఘ వ్యతిరేక చర్యలైన మద్యపానము జూదము లాంటి వ్యతిరేక చర్యలకు దూరంగా ఉండి దైవభక్తితో సత్ప్రవర్తన కలిగి జీవితాన్ని సన్మార్గంలో జీవించాలని ప్రవక్త యొక్క ఆచరణలను కొనసాగించి సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తూ జీవనాన్ని కొనసాగించాలని సందేశం ఇచ్చారు. అనంతరము ముస్లిం యువకులు బస్టాండ్ లో మిఠాయిలు పంచిపెట్టారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మిఠాయిలు ,పండ్లను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు.

# దళిత మహిళను వివస్త్రను చేసి కట్టేసిన ఆదిపత్య 5కులస్తులను తక్షణమే అరెస్టు చెయ్యాలి..



వెల్దుర్తి సెప్టెంబర్ 15 (అఖండ భూమి) : దళిత మహిళను వివస్త్రను చేసి కట్టేసిన ఆదిపత్య 5 కులస్తులను తక్షణమే అరెస్టు చేసి సబ్ జైలుకు పంపాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెల్దుర్తిలో ఆయన మాట్లాడుతూ పెద్దకడుబూరు మండలం కల్లుకుంట గ్రామంలో మానవ మృగాల రూపంలో ఆధిపత్య కులస్తులు తయారయ్యి మొన్న రాత్రి 8 గంటల సమయాన ఒంటరిగా ఉన్న దళిత విధవరాలు మహిళ అయినా గోవిందమ్మను ఎత్తుకు వెళ్లి బీసీ కులస్తుల ఇంట్లో కట్టివేసి ఆమె చీరను రవికను విప్పేసి వివస్త్రను చేసి మానభంగానికి పాల్పడాలని కుట్ర పన్ని శారీరక హింసలకు పాల్పడి అవమానంగా ఓ వికలాంగుడుతో తాళి కట్టేయాలని చూసి పైశాచిక ఆనందం పొందిన ఆధిపత్య బిసి కులస్తులు ఇంత నీ ఛాతి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని.ఇటువంటి హేయమైన సంఘటన సభ్య సమాజంలో మన మధ్యనే జరుగుతుందంటే దళితులు ఎంత అవమానకరమైన జీవితం ఇప్పటికీ అనుభవిస్తున్నారో ఈ సంఘటన ద్వారా అర్థం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపాలని లేనిపక్షంలో ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు టైలర్ రాముడు మండల నాయకులు ఎల్లకృష్ణ, చిన్న అయ్యన్న, పుల్లయ్య, పెద్ద రంగడు, తదితరులు పాల్గొన్నారు

# కార్యదీక్ష కు వయస్సు అడ్డంకి కాదు ప్రభుత్వం 100 రోజులు

## డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి



పిట్టల వాని పాలెం సెప్టెంబర్ 16 (అకండ భూమి) :ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి 29 వసంతాలు పూర్తి చేసుకొని 30 వ వసంతంలోనికి అడుగిడి నూతన ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాబుకి శుభాకాంక్షలు,అభినందనలుతెలియజేస్తూ పిట్టల వాని పాలెం మండలంలోని సంగుపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు బాబు ఆలోచనలు వాటిని అమలు చేసే విధానంలో మీకు మీరే సాటి మీకు మీరే పోటి మీకు పోటి లేరు పోటీకి ఎవ్వరు రారు. ఇలాంటి పాలనాదక్షత ముందుచూపు, నిబద్ధత కార్యదీక్షతో ఉన్న మీ నాయకత్వంలో మా శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ నాయకత్వంలో మేము పార్టిలో పని చేస్తున్నందుకు గర్వపడుతున్నాము. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ గారు ఈ 100 రోజుల పరిపాలనలో మీరు తీసుకునే నిర్ణయాలు అమలుపరిచే విధానము అద్భుత పరిపాలన మీరు బాపట్ల అభివృద్దే ధ్యేయంగా తీసుకునే నిర్ణయాలు అద్భుతం అని కొనియాడారు. ఈ సందర్భంగా మరొక్కసారి చంద్రబాబు నరేంద్ర వర్మకి అభినందనలు తెలుపుచున్నాము ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ తోడేటి నెహెమ్యా బర్మా సుబ్బయ్య చెరుకూరి సంపత మాట్లాపూడి ప్రసన్న బర్మా ఝాన్సీ తోడేటి మరియమ్మ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.